



ఆదిలాబాద్-మంచిర్యాల



సూర్య

♦ నిర్మల్ ♦ కొమురంభీం ఆసిఫాబాద్

ఆదివారం జనవరి 28 , 2024 — 8 పేజీలు


# మాతా శిశు ఆసుపత్రి ద్వారా మెరుగైన సేవలు

❖ జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్



5 లో

# రోడ్డు భద్రత మాసోత్సవాలులో భాగంగా వాహనదారులకు అవగాహన

**రామకృష్ణాపూర్,జనవరి27,సూర్యమేజర్‌న్యూస్**

రామగుండం కమిషనర్ రెమా రాజేశ్వరి డిఐజి ఐపీఎస్ ఆదేశాల మేరకు జనవరి 15వ తేదీ నుంచి వచ్చే నెల ఫిబ్రవరి 15వ తేదీ వరకు నెల రోజుల వరకు రోడ్డు భద్రత మాసోత్సవాలు నిర్వహిస్తున్నట్లు ...

తరువాయి...6లో



# అసంపూర్తిగా నిర్మించిన బ్రిడ్జి పనులను పూర్తి చేయించాలి

## - ఎమ్మెల్యేకు వినతిపత్రాన్ని అందజేసిన గ్రామస్తులు

**నేరడిగొండ జనవరి 27 సూర్య మేజర్ న్యూస్**

మండలంలోని కుంటాల జలపాతం వైపు వెళ్ళే రోడ్డుకు మార్గములో సావర్గాం గ్రామం వద్ద నూతనంగా నిర్మించిన బ్రిడ్జి సరియైన నాణ్యత ప్రామాణాలు పాటించకుండా సదరు కాంట్రాక్టర్ అసంపూర్తిగా నిర్మించి వదిలివేశారు. అట్టి బ్రిడ్జి నిర్మాణ పనులను పూర్తి చేయించాలని,కోరుతూ శనివారం బోథ్ నియోజకవర్గ ఎమ్మెల్యే అనిల్ జాదవ్,కు సదరు గ్రామస్తులు లంబాడీల ఐక్య వేదిక ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు,జాదవ్ మహేందర్ ఆధ్వర్యంలో వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,పోయిన ఏడాది కురిసిన వర్షాలకు బ్రిడ్జికి ముందు భాగం,వెనుక భాగాన గల రోడ్డు ఇరువైపుల వేసిన మట్టి, కొట్టుక పోయిందని అన్నారు. పూర్తిగా తెగిపోయి చాలా ప్రమాదకరంగా మారిందన్నారు. ప్రస్తుతము బ్రిడ్జికి సైడుకు ఇటు,అటు వంద మీటర్ల మేర స్టోన్ పిచింగ్,సదరు కాంట్రాక్టర్‌తో చేయించగలరని,ఎమ్మెల్యేను కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు ఉన్నారు.





# రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనకు ఏర్పాట్లను వేగవంతం చేయాలి

## ...జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**ఆదిలాబాద్ జనవరి 27 సూర్య మేజర్ న్యూస్**

రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనకు ఏర్పాట్లను వేగవంతం చేయాలనీ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు. శనివారం ఇంద్రవెల్లి మండలం ముత్నూర్, కేస్లాపూర్‌లో జిల్లా ఎస్పీ గౌస్ అలాం, అదనపు కలెక్టర్, ఇంచార్జి పిఓ ఖుష్బూ గుప్తా లతో కలిసి కలెక్టర్ ఏర్పాట్లను పరిశీలించారు. ముత్నూర్ నుండి కేస్లాపూర్ వరకు రోడ్డు నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలనీ ఇంజనీరింగ్ శాఖల అధికారులను ఆదేశించారు. నాగోబా దేవాలయంలో చేపట్టిన నిర్మాణపనులు వెంటనే పూర్తీ చేయాలనీ సూచించారు. ఇంద్రవెల్లి స్థూపం వద్ద సభ ప్రాంగణం, హెలిపాడ్ కు అవసరమైన పనులను చేపట్టాలని అన్నారు. సీఎం పర్యటనలో భాగంగా పలు అభివృద్ధి పనులను ప్రారంభించనున్న నేపథ్యములో సంబంధిత శాఖల అధికారులు ప్రతిపాదనలు సిద్ధంచేసి పంపాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి,ఈ ఈ నర్సయ్య, ఐటిడిఎ ఈఈ భీం రావ్, రెవిన్యూ, పోలీస్, పంచాయతీ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





# ఏకగ్రీవ గ్రామ పంచాయతీలకు ఎగనామం....!




**ఆదిలాబాద్ జనవరి 27 సూర్య మేజర్ న్యూస్**

పాలకవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకుంటే అభివృద్ధి చెందుతుందని అనుకున్న పల్లెలకు నిరాశే మిగిలింది. ఏకగ్రీవమైతే ప్రభుత్వం ఇచ్చే నిధులతో సమస్యలకు,పరిష్కారం దొరకుతుందని ఆశ పడ్డావారికి గత ప్రభుత్వం మొండిచేయి చూపింది. పదవీ కాలంలో ఇంకో వారం రోజుల్లో ముగుస్తుండంతో ఈసారి నిధుల విడుదల ప్రశ్నార్ధకంగానే మిగిలింది.గత బిఆరెస్ ప్రభుత్వం ఏకగ్రీవంగా ఎన్నుకున్న గ్రామపంచాయతీలకు అభివృద్ధి కోసం నజరానా ప్రకటించి మొండిచేయి చూపింది.అభివృద్ధి చెందుతుందన్న గ్రామపంచాయతీల ప్రజలకు నిరాశ మిగిలించింది. ఏకగ్రీవ గ్రామ పంచాయతీలకు రూ.10 లక్షల నిధులు ప్రోత్సాహంగా అందజేస్తామని ప్రకటించింది.గ్రామ అభివృద్ధికి గ్రామ ప్రజలంతా ఏకతాటిపైకి వచ్చి సర్పంచ్లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.కాల పరిమితి దాటిపోతున్నప్పటికీ ఎదురుచూపే మిగిలి పోయింది. కేంద్ర ప్రభుత్వం అందజేస్తున్న 15వ ఆర్థిక సంఘం నిధులతో పారిశుధ్య సిబ్బంది వీధి దీపాలు నిర్వహణ, మురుగు కాలువల పూడిక తీత, తాగునీటి సరఫరా,టాక్టర్ల వాయిదాలు,డిజిల్ కొనుగోలు, విద్యుత్ బిల్లుల చెల్లింపు ఇతర అభివృద్ధి పనులు చేస్తుంది. నేరడిగొండ మండలంలో మొత్తం 32 గ్రామపంచాయతీలు ఉండగా 13 గ్రామ పంచాయతీలు ఏకగ్రీవమయ్యాయి. మండలంలోని వాంకిడి,బొందిడి,రోల్ మామడ,చిన్న బుగ్గారం, యాపల్ గూడ,కుంటాల బి,కుంటాల కె,రాజురా,లింగట్ల,నాగ మాల్యాల్, లఖంపూర్, కోరటికల్, ఆరేపల్లి,గ్రామాలు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.కానీ అభివృద్ధి మాత్రం ఏమీ జరగకపోవడంతో సర్పంచులు ప్రజల్లో తిరుగలేక మొహం చాటేస్తున్నారు.ఇంకా మిగిలి ఉన్న వారం రోజుల గడువుతో ఏమి చేయాలో తోచక ప్రజల్లో తిరగలేక పోతున్నారు. గడువు ముగిస్తుండడంతో తిరిగి ఎన్నికలు జరిగే అవకాశం ఉండడంతో ప్రజల వద్దకు ఏ మొహం పెట్టుకొని వెళ్లాలో అర్థంగాక తికమక పడుతున్నారు.నిధులు విడుదలకు అధికారులు,ప్రజాప్రతినిధులు దృష్టి పెట్టాలని,సర్పంచ్లు కోరుతున్నారు.

## ఎమ్మెల్సీగా పదవి పొందిన
# కోదండరామ్‌కు అభినందనలు



**మంచిర్యాల్ టౌన్, జనవరి 27, సూర్యా మేజర్ న్యూస్:**

మంచిర్యాల జిల్లా కేంద్రంలోని టీఎన్జీవో భవన్లో అధ్యక్షుడు గడియారం శ్రీహరి అధ్యక్షతన కార్యవర్గ సమావేశం ఏర్పాటుచేసి ప్రొఫెసర్ కోదండరానికి ఎమ్మెల్సీ పదివి వచ్చిన సందర్భంగా అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా టీఎన్జీవో అధ్యక్షుడు గడియారం శ్రీహరి మాట్లాడుతూప్రత్యేక తెలంగాణ సాధనలో కీలకమైన పాత్ర పోషించిన కోదండరామ్ ఎమ్మెల్సీ పదవి రావడం ఈ జిల్లాకే గర్వకారణమని,ప్రత్యేక తెలంగాణ సాధన ఉద్యమ సమయంలో జెఏసీ చైర్మన్‌గా అన్నివర్గాల మద్ధతు కూడగట్టడంలో కోదండరామ్ నిర్వహించిన పాత్రను ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. టీఎన్జీవో జిల్లా కార్యవర్గ సభ్యులు అందరు కోదండరామ్‌కు అభినందనలు తెలియజేశారు. కోదండరామ్ నిర్వహించిన పాత్రను గుర్తించి వారి సేవలను తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి లో వినియోగించుటకు వారికి తగిన గుర్తింపునిచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవెంత్ రెడ్డి ,మంచిర్యాల జిల్లాలోని ముగ్గురు ఎమ్మెల్యేలు కే. ప్రేమ్ సాగర్ రావు,జి. వినోద్,జి.వివేక్ ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా టీఎన్జీవో కార్యదర్శి భూముల రామ్మోహన్, అసోసియేట్ అధ్యక్షుడు శ్రీపతి బాపు రావు, కేంద్ర సంఘం కార్యదర్శి పొన్నం మల్లయ్య, గోపాల్, ప్రభు, అంజయ్య, రామ్ కుమార్, తిరుపతి, కుమార్, సందీప్, జమీర్ తదితరులు పాల్గొన్నారు.

# రహదారి విస్తరణకు సహకరించాలి -మంచిర్యాల ఎమ్మెల్యే

**మంచిర్యాల టౌన్,జనవరి 27,సూర్యా మేజర్ న్యూస్:**



మంచిర్యాల పట్టణంలోని హమాలివాడలో రోడ్డు విస్తీర్ణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు.గత కొన్ని రోజులుగా రోడ్డు విస్తరణలో పాక్షికంగా ఇండ్లు కోల్పోతున్న బాధితులు వ్యక్తం చేయడంతో విస్తరణ పనులు పనులకు ఆటంకం కలిగింది.ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే రోడ్డు విస్తరణ పనులను పునః ప్రారంభించడానికి రోడ్డు విస్తరణలో పాక్షికంగా ఇండ్లు కోల్పోయిన బాధితులలో పాటు స్థానిక ప్రజలను విస్తరణకు సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రోడ్డు విస్తరణలో ఇండ్లు పాక్షికంగా కోల్పోయిన వారికి కోల్పోతున్న వారికి ప్రభుత్వం తరఫున సరైన పారితోషకం ఇవ్వడానికి కృషి చేస్తానని,60 ఫీట్ల రోడ్డును ఇప్పటికే 55 ఫీట్లకు కుదించడం జరిగిందని,ఇంకా కుదించడం సాధ్యపడదని,కావున ప్రజలు సహకరించాలని కోరారు.రోడ్డు విస్తరణ వల్ల కొంచెం నష్టం జరుగుతున్న మాట వాస్తవమే కానీ అభివృద్ధికి అభివృద్ధికి ప్రజల సహకరించాలి అని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మారుతి ప్రసాద్, ఇంజనీర్లు, కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు.

## ఉత్తమ అవార్డు అందుకున్న
# ఆయమ్మకు సన్మానం

**తలమడుగు, జనవరి 27, సూర్యా మేజర్ న్యూస్:**

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకురాలు కాటిపెల్లి సునీత రెడ్డి అన్నారు. తలమడుగు మండల కేంద్రంలో గల అంగన్వాడి మూడో సెంటర్లో పనిచేసే ఆయమ్మకు 75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఉత్తమ సేవలందించినందుకు ఎలుగు వెంకటమ్మ కి ఉత్తమ ఆయ గా అవార్డు ను జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ చేతుల మీదుగా అందుకోవడం జరిగింది. అవార్డు అందుకున్న సందర్భంగా వెంకటమ్మను అంగన్వాడి సెంటర్లో నాయకులు ఘనంగా శాలువాలతో సత్కరించి అభినందనలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సత్యపాల్, బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకురాలు సునీత రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మండల యూత్ నాయకులు అభిరామ్ రెడ్డి, బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు మేకల రవికాంత్ యాదవ్, వీడిసి అధ్యక్షులు ఆసం రవి, అంగన్వాడి టీచర్లు మంజుల,రమణ,పద్మ ఆయాలు చిన్నారులు పాల్గొన్నారు.



# రోడ్డుపై భద్రత,జీవితానికి భరోసా
## - మంచిర్యాల డిసిపి సుధీర్ కేకన్





**మంచిర్యాల టౌన్,జనవరి 27,సూర్య మేజర్ న్యూస్:**

రోడ్ భద్రత మహోత్సవాల సందర్బంగా మంచిర్యాల ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ నరేష్ కుమార్ ఆధ్వర్యంలో శనివారం మంచిర్యాల జిల్లా కేంద్రంలోని బాలాజీ ఫంక్షన్ లో ఆటో డ్రైవర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మంచిర్యాల డిసిపి సుధీర్ కేకన్ మాట్లాడుతూ ఆటో డ్రైవర్లు బాధ్యతాయుతంగా వాహనాలు నడుపుతూ ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చాలని సూచించారు. ఖాకీ చొక్కా విధిగా ధరించడంతో పాటు లైసెన్స్ కలిగి ఉండాలని, వాహనానికి ఇన్సూరెన్స్ చేయించుకోవాలని సూచించారు.ముఖ్యంగా పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకొని ప్రమాదాలకు కారణం కావద్దని డ్రైవర్లకు సూచించారు.ఆటో డ్రైవర్లు ప్రయాణికులతో సత్ప్రవర్తనతో మెలుగాలని, ప్రమాదాల నివారణకు సహకరిస్తూ ప్రమాదరహిత ప్రాంతంగా తీర్చిదిద్దాలని డీసీపీ కోరారు.ట్రాఫిక్ నిబంధనల పట్ల అవగాహన కలిగి ఉండాలని,రోడ్ల మీద ఎక్కడ పడితే అక్కడ వాహనాలు నిలపవద్దని సూచించారు.ఎక్కడ పడితే అక్కడ ఆటోలు నిలపకుండా ఆటో స్టాండ్ లలో మాత్రమే నిలపాలని కోరారు.వాహనం నడిపే సమయంలో డ్రైవింగ్ పై శ్రద్ధ వహించాలని, అలా కాకుండా భారీ శబ్దాలతో కూడిన మైక్ సెట్లను అమర్చి ప్రయాణికులకు అసౌకర్యం కల్పించవద్దని కోరారు.ఈ కార్యక్రమంలో మంచిర్యాల ఏసీపీ తిరుపతి రెడ్డి,ట్రాఫిక్ ఏసీపీ నర్సింహులు, సీఐ నరేష్ కుమార్, పోలీస్ సిబ్బంది, ఆటో డ్రైవర్స్ తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మహత్య చేసుకున్న కౌలురైతుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలి

**బోథ్ జనవరి 27 సూర్య మేజర్ న్యూస్**

ఆత్మహత్య చేసుకున్న కౌలురైతుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని రైతు స్వరాజ్య వేదిక జిల్లా అధ్యక్షుడు సంగెపు బోర్రన్న, డిమాండ్ చేశారు.శనివారం బోథ్ మండలంలోని బాబేర, నేరేడుపల్లి గ్రామాలకు చెందిన ఆత్రం శ్రీనివాస్, ఆత్రం భీమ్ రావ్,ఆత్రం కాశిరామ్,అనే కౌలు రైతులు రైతులు ఈ నెల 6 వ తేదీన పురుగుల మందు తాగి ఇంట్లోనే ఆత్మహత్య చేసుకున్నాడు. మరొక రైతు సాగు చేస్తున్న పంటపోలంలోనే ఆత్మహత్య చేసుకున్న బాధిత కుటుంబాలను సందర్శించి పరామర్శించరు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆత్మహత్య చేసుకున్న కుటుంబాన్ని కలిసి తాను 18 ఎకరాలను కౌలుకి తోసుకొని,తాను సాగుచేస్తున్న సందర్భంలో వ్యవసాయానికి చేసిన అప్పులు, పంట దిగుబడులు పెట్టుబడలకి గల కారణాలను వివరుస్తూ,వాస్తవంగా గత రెండు మూడు సంవత్సరాల నుండి అతివృష్టి,అనావృష్టి ఉండడంతో ఆశించినంత పంట దిగుబడి రాక పోవడముతో మానసికంగా కృంగిపోయి,పంటకు పెట్టిన పెట్టుబడులు రాలేవని,తీసుకొచ్చిన అప్పులు ఎలా తీర్చాలో తెలియక మనోవేదనకు గురై పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నారన్నారు. అట్టి బాధిత కుటుంబాలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన 194 జి ఓ, ప్రకారం ఆరు లక్షల రూపాయల,పరిహారం ఇచ్చి ఆదుకోవాలని,రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసారు.అదేవిధంగా బాధిత బ్కుటుంబ యజమానురాలికి నెలకు 5 వేల,రూపాయల పెన్షన్ ఇవ్వాలని, వీరి పిల్లలకు ఉన్నతమైన ఉపాధి అవకాశాలు విద్య, వైద్య, సదుపాయాలు, ఇతర అవకాశాలు అందించాలని,డిమాండ్ చేశారు.వ్యవసాయ రంగంలో అతి తక్కువ పెట్టుబడితో అధిక ఆదాయాన్ని ఇచ్చే విదంగా చిరు దాన్యలను,పండించే విదంగా కృషి చేయాలనీ,రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ సురేష్, రైతులు భీమ్ రావ్, నవీన్ రాములు,సురేష్ ,పాల్గొన్నారు.



## పాఠశాల విద్యార్థులకు చెకుముకి సైన్స్ టాలెంట్ పరీక్షలు



**భైంసా,జనవరి 27,సూర్య మేజర్ న్యూస్**

భైంసా మండలం మిర్జాపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలోని 8,9వ తరగతి విద్యార్థులకు చెకుముకి సైన్స్ టాలెంట్ పరీక్షలను నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి.విద్యాధర్ మాట్లాడుతూ ఈ పరీక్ష ద్వారా విద్యార్థులలో ఉన్న జ్ఞాపకశక్తి,ప్రజ్ఞా బహిర్గతమవుతాయని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సత్యనారాయణ, శ్రీనివాస్,కడారి దశరథ్,తదితరులు పాల్గొన్నారు.

## అయోధ్య వరకు పాదయాత్ర చేసిన యువకునికి ఘనంగా సన్మానం



**కుబీర్,జనవరి 27,సూర్య మేజర్ న్యూస్**

కుబీర్ మండల కేంద్రానికి చెందిన జాదవ్ నారాయణ-భాగ్యలక్ష్మి దంపతుల కుమారుడైన జాదవ్ మాధవ్ పటేల్ అను యువకుడు కాలినడకన కుబీర్ మండల కేంద్రం నుండి అయోధ్య వరకు వెళ్లి బాల రాముని విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం కుబీర్ మండల కేంద్రానికి వచ్చిన సందర్భంగా జాదవ్ మాధవ్ ను కుబీర్ మండల సోషల్ జస్టిస్ ఫర్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ అధ్యక్షులు సావ పండరి శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుబీర్ నుండి అయోధ్య వరకు దాదాపు 1500 కిలోమీటర్లు పాదయాత్రగా వెళ్లి బాల రాముని భవ్య స్వరూపాన్ని దర్శించిన జాదవ్ మాధవ్ సంకల్పం గొప్పదని ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు అల్కే పోతన్న,అల్కే సుభాష్,సంతోష్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

# మండల స్థాయి చెకుముకి సైన్స్ టాలెంట్ పరీక్షలు

**బోథ్ టౌన్ జనవరి 27 సూర్య మేజర్ న్యూస్,**

జనవిజ్ఞాన వేదిక, ఆదిలాబాద్ ఆధ్వర్యంలో బోథ్ మండల స్థాయి చెకుముకి సైన్స్ టాలెంట్ పరీక్షలు-2023 ను స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శనివారం నిర్వహించరు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా బోథ్ ఎంపిడిఓ సుశీల్ రెడ్డి,హాజరయ్యారు. ప్రశ్న పత్రాలను వారి చేతుల మీదుగ ప్రారంభించి,సైన్స్ యొక్క ప్రాముఖ్యత,శాస్త్రీయ,వైజ్ఞానిక అంశాలకు సంభందించి పోటీ పరీక్షలకు ఏవిధంగా సన్నద్ధం కావాలో తదితర విషయాల గురించి ఎంపీడీవో,విద్యార్థులకు తెలిపారు. మండలంలోని వివిధ ఉన్నత పాఠశాలలకు చెందిన 8వ,9వ,10వ తరగతి విద్యార్థులు తెలుగు మీడియం, ఇంగ్లీషు మీడియం,విద్యార్థులు పరీక్ష రాశారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ విద్యార్థుల్లో చిన్నతనం నుండే శాస్త్రీయ,వైజ్ఞానిక దృక్పతాన్ని అలవారచాలి అనే ఉద్దేశ్యంతో జనవిజ్ఞాన వేదిక,ఆదిలాబాద్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం ఈ పరీక్షను పాఠశాలల మండల,జిల్లా, రాష్ట్ర స్థాయిలో పరీక్షను నిర్వహించి ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు, ప్రశంసపత్రాలు అందజేయడం జరుగుతుందన్నారు. నిర్వహించిన బోథ్ మండల స్థాయి చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్- 2023 లో ప్రథమ స్థానం బోథ్ టీఎస్ మోడల్ పాఠశాల, ద్వితీయ స్థానం బోథ్ జిల్లా పరిషత్ ఉన్నత బాలురు పాఠశాల విద్యార్థులు, ఉత్తమ ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయికి ఎంపిక కావడం జరిగిందన్నారు. జిల్లా స్థాయికి ఎంపికైన వారికి ప్రశంస పత్రాలను బోథ్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు నరేష్, జిల్లా జనవిజ్ఞాన వేదిక కమిటీ సభ్యులు బైరి సతీష్ కుమార్,చేతుల మీదుగా అందజేశారు.



# క్రీడల్లో గ్రామీణ స్థాయి నుండి జాతీయస్థాయికి ఎదగాలి. ఎంపీ సోయం బాపూరాపు

**నేరడిగొండ జనవరి 27 సూర్య మేజర్ న్యూస్**


క్రీడాకారులు గ్రామీణ స్థాయి నుండి జాతీయ స్థాయికి ఎదగాలని, ఎంపీ సోయం బాపురావు అన్నారు. శనివారం పొలంలోని వాగ్దారి గ్రామ మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల, నేరడిగొండ మండలంలో యువ మిత్ర యూత్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వాలీ బాల్ క్రీడా పోటీలను ప్రారంభించారు. ముందుగా గ్రామంలో ఉన్న కొమరం భీం విగ్రహానికి పూజ చేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ,ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ప్రధానమంత్రి అయిన తర్వాత పది సంవత్సరాల లో 200 క్రీడా పథకాలు ప్రారంభించారని అన్నారు. దీంట్లో భాగంగా సంసద్ ఖేల్ స్పర్ధ ద్వారా గ్రామస్థాయి, మండల స్థాయి,రాష్ట్రస్థాయి, కేంద్రస్థాయి క్రీడా,పోటీలను నిర్వహిస్తారు అని అన్నారు. గ్రామంలో ఉన్న క్రీడాకారులను జాతీయ స్థాయి క్రీడాకారులుగా, ఎదగడానికి ప్రోత్సహిస్తారని అన్నారు.ఈ కార్యక్రమంలో దక్షిణ రైల్వే బోర్డ్ సభ్యులు జివి రమణ,రాళ్ల బండి మహేంద్ర భారతీయ జనతా యువమోర్చా రాష్ట్ర కార్యదర్శి, యువ మిత్ర యూత్ క్లబ్ అధ్యక్షులు శ్రీనివాస్ సోయం,స్థానిక సర్పంచ్ గుంగుమల గంగుబాయి,ఉప సర్పంచ్ సోయం మోహన్, స్థానిక మండల్ బిజెపి అధ్యక్షుడు హీరా సింగ్, స్థానిక మండల్ కిషన్ మూర్త వెంకటేష్,క్రీడాకారులు,స్థానిక గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.





## బాధిత కుటుంబాలను పరామర్శించిన
# ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్

భైంసా,జనవరి 27,సూర్య మేజర్ న్యూస్



భైంసా మండలం ఇలేగాం గ్రామానికి చెందిన పలువురు గ్రామస్తులు ఇటీవలే స్వర్గస్తులైనారు. విషయం తెలుసుకున్న ముధోల్ నియోజకవర్గ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ బాధిత కుటుంబాలను పరామర్శించారు. ఈ సందర్భంగా వారి అకాల మరణానికి గల కారణాలను అడిగి తెలుసుకుని వారిలో మనోధైర్యాన్ని నింపారు. వారితో పాటుగా భైంసా ఎంపీపీ అబ్దుల్ రజాక్,భైంసా మండల బిజెపి నాయకులు,కార్యకర్తలు,గ్రామస్తులు ఉన్నారు.



## ఎస్ ఎల్ ఆర్ కాలనీలో వృధాగా పోతున్న మిషన్ భగీరథ నీళ్లు

శ్రీరాంపూర్, జనవరి 27, సూర్య మేజర్ న్యూస్:
నస్పూర్ ఎస్ ఎల్ ఆర్ కాలనీలో మిషన్ భగీరథ నీళ్లు ప్రతిరోజు వృధాగా పోతున్నాయి. గత మూడు నెలల నుంచి మిషన్ భగీరథ పైపు లీక్‌తో ప్రతిరోజు నీళ్ల రోడ్ల మీదికి, ఇళ్లల్లోకి వస్తున్నాయి, దీనివలన రోడ్డు మీద వచ్చి పోయే వాళ్లు చాలా ఇబ్బందులు పడుతున్నారు, ఈ విషయాన్ని అధికారుల దృష్టికి, తీసుకెళ్లినా ఎటువంటి ఉపయోగం లేదని ఎస్ఎల్ఆర్ కాలనీవాసులు వాపోతున్నారు. అధికారులు వెంటనే స్పందించి చర్యలు తీసుకోగలరు అని ఎస్ ఎల్ ఆర్ కాలనీవాసులు కోరుకుంటున్నారు.

## బెల్లంపల్లి గ్రామ నర్సరిలోని పూల తోటల వేలం

బెల్లంపల్లి , జనవరి 27 సూర్య మేజర్ న్యూస్



ఐటిడిఎ ఉట్నూరు, పరిధిలోని బెల్లంపల్లి గ్రామ ఉద్యాన నర్సరీ (రోఫ్ గార్డెన్) లో సాగు చేస్తున్న చామంతి, బంతి పూల తోటలను వేలం వేయనున్నట్లు ఐటిడిఎ ఉట్నూరు, ప్రాజెక్టు అధికారిణి ఖుష్బూ గుప్తా,శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.వేలం పాట ఫిబ్రవరి 02 వ తేదీన ఉదయం ఉదయం 11 గంటలకు బెల్లంపల్లిలోని (శుక్రవారం) ఐఎండిఎ. ఉద్యాన నర్సరీ (రోక్ గార్డెన్) వద్ద జరుగునని తెలిపారు.ఒక ఎకరంలో సాగు చేసిన చామంతి, బంతి పూల తోటలను ఒక సీజన్‌కు (మూడునెలలకు) వేలం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆసక్తి కలిగిన వ్యాపారస్తులు,పూల కొట్టు దుకాణదారులు, రైతులు ఈ వేలం పాటలో పాల్గొనాలని సూచించారు.ఇతర వివరాలకు ఐటిడిఎ ఉట్నూరు లోని ప్రాజెక్ట్ ఉద్యాన అధికారి పిహెచ్ఓ కార్యాలయంలో లేదా ఉద్యాన అధికారి (హెచ్ ఓ) ను 9032313933 నంబరుకు, సంప్రదించాలని కోరారు.

## బిఆర్ఎస్ విస్తృత స్థాయి సమావేశంలో పాల్గొన్న జాన్సన్ నాయక్



ఖానాపూర్,జనవరి27,సూర్య మేజర్ న్యూస్:
అదిలాబాద్ జిల్లా పార్లమెంట్ నియోజకవర్గంలోని బోథ్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ ఖానాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ భూక్యా జాన్సన్ నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా భూక్యా జాన్సన్ నాయక్ మాట్లాడుతూ బోథ్ మరియు ఖానాపూర్ నియోజకవర్గ కార్యకర్తల గురించి ఎంత మాట్లాడిన తక్కువే అని, బోథ్ అసెంబ్లీ ఎన్నికల్లో అనిల్ జాదవ్ ని, ఖానాపూర్ లో నన్ను ఇంటి మనిషిలా ఆదరించిన నాయకులు కార్యకర్తలందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కూడా ఇలాగే కష్టపడి మన సత్తా చాటుదామని ప్రజా క్షేత్రంలో గెలుపోటములు సహజమని అధికారంలోకి రాలేదని ఎవరు అధైర్య పడవద్దని అని అన్నారు. ఆదిలాబాద్ జిల్లా నాయకులందరం కలిసి బిఆర్ఎస్ పార్టీ శ్రేణులందరిని, కంటికి రెప్పలా కాపాడుకుంటామని అన్నారు. ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొని, పోరాటం చేసిన మన అధినేత కేసీఆర్ మరియు కెటిఆర్ నాయకత్వంలో ప్రజా సమస్యలపై కలిసికట్టుగా పోరాడుదామని అన్నారు. రాబోయే అదిలాబాద్ పార్లమెంట్ ఎన్నికల్లో అందరూ సైనికుల్లా పనిచేసి బిఆర్ఎస్ పార్టీ జెండా ఎగిరెలా కార్యకర్తలందరూ సమాయత్తం కావాలని అన్నారు.. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీలు,ఉమ్మడి అదిలాబాద్ ఆయా నియోజక వర్గ ఇంచార్జి లు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, బిఆర్ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్ వ్యాఖ్యలను ఖండించిన నిర్మల్ జిల్లా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం కన్వీనర్ డాక్టర్ ముష్కం రామకృష్ణ గౌడ్

భైంసా,జనవరి 27,సూర్య మేజర్ న్యూస్



తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన ప్రొఫెసర్ కోదండరామ్‌కు గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ పదవిని ఇవ్వడాన్ని ప్రశ్నించే హక్కు కేటీర్ కు లేదని నిర్మల్ జిల్లా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం కన్వీనర్ డాక్టర్ ముష్కం రామకృష్ణ గౌడ్ అన్నారు. అంతేకాకుండా తెలంగాణ ఉద్యమంలో ప్రొఫెసర్ కోదండరామ్ కీలకంగా వ్యవహరించి,అన్ని రాజకీయ పార్టీల ఆధ్వర్యంలో ఏర్పడిన తెలంగాణ జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్‌గా ఆయన అన్ని జిల్లాలు తిరిగి,సమర్ధవంతంగా అనేక వర్గాలను,సంఘాలను ఒకే తాటిపైకి తీసుకురావడంలో ఆయన ఎంతో కృషి చేశారని అన్నారు.అలాగే బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు తెలంగాణ ఉద్యమకారులను పట్టించుకోకపోగా,ప్రొఫెసర్ కోదండరామ్ ఇంటి పై పోలీసులతో చేసిన దౌర్జన్యం ఉద్యమకారులు ఎప్పుడు మరిచిపోరని అన్నారు.ప్రొఫెసర్ కోదండరామ్ ఒక విద్యావేత్త,ఒక సామాజిక నాయకుడని,ఆయన చేసిన సేవలకు గాను గవర్నర్ వారిని వారి కోటలో ఎమ్మెల్సీగా అనుమతించారని తెలిపారు.కేటీర్ తాను కోరుకున్న సంపన్నులకు,కుటుంబసభ్యులకు,వారి పార్టీ వారికి గతంలో గవర్నర్ కోటాలో అనుమతి లభించలేదనే అక్కసుతో ఇలా మాట్లాడుతున్నారని అన్నారు.

# పేదల సంక్షేమానికి కృషి చేస్తాం

- ఖానాపూర్లో ఎమ్మెల్యే విస్తృత పర్యటన.
-పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే
- ఖానాపూర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రారంభించిన ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

ఖానాపూర్,జనవరి27,సూర్య మేజర్ న్యూస్:
పేదలకు మెరుగైన వైద్యాన్ని అందించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. శనివారం ఖానాపూర్ మండలంలో విస్తృతంగా పర్యటించి,పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. ఏజెన్సీ మారుమూల ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్యాన్ని అందించేందుకు ప్రభుత్వ ఆసుపత్రులలో అత్యాధునిక టెక్నాలజీలను వాడి రోగులకు చికిత్సలు అందించడం జరుగుతుందని తెలిపారు. ఏళ్లుగా కిడ్నీ వ్యాధుల బారిన పడి ఇబ్బందులు పడుతున్న రోగులకు డయాలసిస్ సెంటర్ ను ప్రారంభించడం జరిగింది అని పేర్కొన్నారు.నాణ్యమైన విద్య వైద్యాన్ని అందించేందుకు నిరంతరము కృషి చేస్తామని తెలిపారు. పేదింటి ఆడపడుచులకు కానుకగా కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ తులం బంగారం పథకాన్ని త్వరలో ప్రారంభిస్తామన్నారు. ఖానాపూర్ లోని పలు లబ్ధిదారులకు కళ్యాణ



లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. అంతకుముందు బీర్ నంది గ్రామంలో ప్రభుత్వ పాఠశాల అదనపు గదులను ప్రారంభించడంతోపాటు తర్లపడ్ నుండి ఖానపూర్ వైపు గల వాగు వంతెన నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు. అనంతరం సుర్జాపూర్ నుండి సదర్ మార్ట్ బీటీ రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు.పేదల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని పేర్కొన్నారు.గ్రామాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం తనవంతు కృషి చేస్తానని తెలిపారు.వేరు వేరుగా జరిగిన కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి రవీందర్, ఖానాపూర్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దోనికెని దయానంద్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ రాజురా సత్యం, నిమ్మల రమేష్, షబ్బీర్ పాషా, అమనుల్లా ఖాన్,



ఎంపీపీ మోహిద్, యూసఫ్ ఖాన్, గంగాధర్, కడెం, ఖానాపూర్, పెంబి, దస్తురబాద్ మండలాల కాంగ్రెస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేద్దాం.ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్

### -పార్టీ కార్యకర్తలకు దిశానిర్దేశం చేసిన ప్రముఖ నాయకులు

**బోథ్ , జనవరి 27 సూర్య న్యూస్**



వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పని చేద్దాం ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్ అన్నారు.బోథ్ మండలకేంద్రములోని పరిచయ గార్డెన్‌లో శనివారం ఏర్పాటు చేసిన అదిలాబాద్ జిల్లా పార్లమెంట్ నియోజకవర్గ,కార్యకర్తల సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్సీ శ్రీనివాస్, నాయకులు,కార్యకర్తలను,ఉద్దేశించి మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికలలో ప్రజలు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తూ ప్రజా గోంతుకై ప్రజల పక్షాన పోరాటం చేయడానికి సిద్దంగా ఉన్నామని అన్నారు.వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బి. ర్. ఎస్. పార్టీ గులాబీ జెండా ఎగరవేసిన ప్రజలకు మరిన్ని సేవలు అందించడానికి కృషి చేద్దామని అన్నారు.బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్,మాట్లాడుతూ కార్యకర్తలు ఎవరు కూడ అధైర్యపడవద్దని, కార్యకర్తలకు అండగా మేము అందరం ఉంటామని సూచించారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో అదిలాబాద్ జిల్లా అభివృద్ధికి గొంతై నిలబడదామని అన్నారు,ప్రజల పక్షాన నిలబడి ప్రజా సమస్యలపై దృష్టి సారిద్దామన్నారు, ప్రజల మధ్య ఉంటు ప్రజలకు ఎల్లవేళల అందుబాటులో ఉంటూ అదిలాబాద్ పార్లమెంట్ ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరవేద్దామని, పిలుపునిచ్చారు. అనంతరం బోథ్ నియోజకవర్గ ఆయా గ్రామల ఉన్న బిరఎస్, పార్టీ సర్పంచులకు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ దండే విఠల్ ,పార్టీ జిల్లా అధ్యక్షులు జోగు రామన్న ,మాజీ శాసనసభ్యులు అత్రం సాక్కు,మాజీ పార్లమెంట్ సభ్యులు గొడం నగేష్ ,ఖానాపూర్ ఎమ్మెల్యే అభ్యర్థి జాన్సన్ నాయక్,ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని జెడ్పీటీసీలు, ఎంపిపిలు,మార్కెట్ చైర్మన్ ,అన్ని మండల పార్టీ అధ్యక్షులు,పాక్స్ చైర్మన్లు ,పాక్స్ డైరెక్టర్లు,మార్కెట్ డైరెక్టర్లు, సర్పంచులు,పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## "బ్లడ్ డోనర్స్ గ్రూప్"అడ్మిన్ సురేష్ కు ఎమ్మెల్యే ఘనంగా సన్మానం



**భైంసా,జనవరి 27,సూర్య మేజర్ న్యూస్**

భైంసా పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో ల్యాబ్ టెక్నీషియన్ గా విధులు నిర్వహిస్తున్న దొడ్లోల్ల సురేష్,అత్యవసర సమయంలో రక్తం అందక రోగులు పడుతున్న ఇబ్బందులను చూసి వాట్సాప్ "బ్లడ్ డోనర్స్ గ్రూప్" ను క్రియేట్ చేసి ఇప్పటివరకు వందల మంది రోగులకు ఉచితంగా రక్తదానం చేయడంలో కీలకపాత్ర పోషించాడు.అతని సేవలకు గాను ముధోల్ నియోజకవర్గం ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో భైంసా ఏరియా ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ యు. కాశీనాథ్ ఉన్నారు.

## కుష్టు వ్యాధి నిర్మూలన పై ప్రజలను చైతన్య పరచాలి

### - జిల్లా వ్యాప్తంగా జనవరి 30 నుంచి అవగాహన కార్యక్రమాలు ప్రారంభం

**ఆదిలాబాద్ జనవరి 27 సూర్య మేజర్ న్యూస్**

దేశ వ్యాప్తంగా కుష్టు వ్యాధి నివారణలో కార్యక్రమంలో భాగంగా ప్రజలతో అవగాహన కల్పించుటకు, చైతన్య పరచేందుకు. గాను ప్రతి ఏడాది 30.వజనవరి నుండి ఫిబ్రవరి 13 వరకు పక్షోత్సవాలు నిర్వహించడం జరుగుతుందని,డిఎంఅండ్ హెచ్ ఓ నరేందర్ రాథోడ్ అన్నారు.అందులో భాగంగా శనివారం జిల్లా వైధ్యారోగ్య కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుష్టువ్యాధి మైకో బ్యాక్టీరియా లెప్రే"వల్ల కలిగే దీర్ఘకాలిక అంటువాధి, చర్మానికి నరాలను సోతుతుందని అన్నారు, ప్రాథమిక దశలో గుర్తించి చీకిత్స తీసికోలేకపోయిన,అంగవైకల్యానికి గురి చేస్తుందని అన్నారు. కుష్టువ్యాధి లక్షణాలు, వ్యాది, చికిత్స గురించి ప్రజల్లో ఇంకా అవగాహన లోపం, వివక్ష, అపోహలు, అపనమ్మకాలు. ఉన్నాయన్నారు. కుష్టు వ్యాధుల పట్లు వివక్ష,వారి సామాజిక స్థితిని, ఉపాధి అవకాశాలను వివాహ, కుటుంబ తదితర వాటిని ప్రభావితం చేస్తోందని తెలిపారు.ఈ సమస్యలను , అధిగమించేందుకు ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు దేశ వ్యాప్తంగా కుష్టు నివారణ కార్యకమంలో భాగంగా "స్పర్శ్ లేప్రసీ అవగాహన కార్యక్రమాలు" 30 జనవరి నుంచి ప్రారంభం కనున్నాయన్నారు. అలాగే ఈ సంవత్సరం పదితువాలకు ప్రణాళిలో బద్దంగా నిర్వహించే వివరాలను తెలియ పరిచారు.ఈ నెల 30న మంగళవారం పి.హెచ్.సి. పరిధిలోని అన్ని గ్రామ పంచాయతీల్లో, గ్రామల్లో గ్రామసభలు నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో వైద్యా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## అంబులెన్స్ లోనే ప్రసవం

### - తల్లి బిడ్డ క్షేమం

**సిరికొండ జనవరి 27 సూర్య మేజర్ న్యూస్**

పురిటి నొప్పులు బాధపడుతున్న ఓ ఆదివాసీ గిరిజన మహిళ 108 అంబులెన్స్ లోనే ప్రసవించిన సంఘటన, సిరికొండ మండలంలో చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.మండలంలోని మారుమూల వాయిపెట్ గ్రామానికి చెందిన పత్తు బాయి,గర్భిణికి పురిటి నొప్పులు రావడంతో వెంటనే కుటుంబ సభ్యులు,108 వాహనంకు ఫోన్ చేశారు.ఆ వాహనం వాయిపెట్ గ్రామానికి చేరుకొని అంబులెన్స్ లో ఆసుపత్రికి తరలిస్తున్న క్రమంలో మార్గమధ్యంలోనే పురిటి నొప్పులు అధికమై బిడ్డను ప్రసవించింది. తల్లి బిడ్డలు క్షేమంగానే ఉన్నారని వెంటనే వారిని ఇచ్చోడ పిహెచ్ సి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్సలు నిర్వ హిస్తున్నట్లు పైలట్ ,గోపీనాథ్, ఈఎంటి సురేష్,తెలిపారు.



## మాతా శిశు ఆసుపత్రి ద్వారా మెరుగైన సేవలు..జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్

**మంచిర్యాల ప్రతినిధి,జనవరి 27,సూర్య మేజర్ న్యూస్ :**

గర్భిణులు, పసిపిల్లల సంక్షేమం కోసం జిల్లా కేంద్రంలోని మాతా శిశు ఆసుపత్రి ద్వారా మెరుగైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని మాతా శిశు ఆసుపత్రిని జిల్లా వైద్య-ఆరోగ్యశాఖ అధికారి డా? జి.సి. సుబ్బారాయుడు, ఆర్.ఎం.ఓ. భీష్మ, డి.సి. హెచ్.ఎస్. కోటేశ్వర్ లతో కలిసి ఆకస్మిక తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని ప్రసూతి వార్డు, పిల్లల వార్డు, ల్యాబ్, ఇతర వార్డులు, వైద్యులు, సిబ్బంది అటెండెన్స్ రిజిస్టర్, మందులు, ఇతర రిజిస్టర్లను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గర్భిణులు, పిల్లలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. గర్భిణులు తమ వివరాలు సమీప ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ప్రభుత్వ ఆసుపత్రులలో నమోదు చేసుకునే విధంగా అవగాహన కల్పించాలని, క్రమం తప్పకుండా సమయానుకూలంగా పరీక్షలు చేసుకునే విధంగా వివరించాలని తెలిపారు. ప్రసవాలు తప్పకుండా ఆసుపత్రుల లోనే జరుపాలని, సాధారణ ప్రసవాలు జరిగేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఆసుపత్రికి వచ్చే గర్భిణులు, రోగులతో స్నేహపూర్వకంగా వ్యవహరించాలని, రోగులకు అవసరమైన పరీక్షలను ఉచితంగా అందించడం జరుగుతుందని, మందుల నిల్వలను అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలోని వైద్య ఆరోగ్య కేంద్రాల ద్వారా గర్భవతులు, బాలింతలలో రక్తహీనతను తగ్గించడానికి పోషకాహార కిట్లను అందించడం జరుగుతుందని తెలిపారు. వైద్యులు, సిబ్బంది ఎల్లప్పుడూ అందుబాటులో ఉ ంటూ వైద్య సేవలు అందించాలని తెలిపారు. కార్పొరేట్, ప్రైవేట్ ఆసుపత్రులకు ధీటుగా ప్రభుత్వ ఆసుపత్రులలో అన్ని రకాల వైద్య సేవలు, శస్త్రచికిత్సలు అందించడం జరుగుతుందని, ప్రజలు ప్రభుత్వ ఆసుపత్రులలో వైద్య సేవలు పొందేలా అధికారులు, వైద్యులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. గైర్హాజరు, విధి నిర్వహణలో నిర్లక్ష్యం, అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## కుబీర్ లో బిఆర్ఎస్ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం

**కుబీర్,జనవరి 27,సూర్య మేజర్ న్యూస్**



ముధోల్ నియోజకవర్గ మాజి శాసనసభ్యులు జి.విఠల్ రెడ్డి అధ్యక్షతన కుబీర్ మండల కేంద్రంలో బిఆర్ఎస్ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరాజయం పొందామని అధైర్యపడవద్దు అని,ప్రజాక్షేత్రంలో గెలుపు,ఓటములు సహజమని అన్నారు.నాయకులందరూ ప్రజల మధ్యలో ఉండి వారు సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి, సమస్యల పరిష్కారంకు కృషి చేద్దాం అని అన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ కిరణ్ కుమార్ కొమ్రేవార్,మండల కన్వీనర్ అనిల్,సినియర్ నాయకులు రాజేశ్వర్,చౌహన్ శంకర్,పిరజి,పిఎసిఎస్ చైర్మన్ గంగాచరణ్,వైస్ ఎంపీపీ మోయిన్,మండల కో ఆప్షన్ దత్తహరి పటేల్,దిగంబర్ పటేల్,మాజి పిఎసిఎస్ అధ్యక్షులు రాములు,మాజి మార్కెట్ కమిటీ చైర్మన్ డాక్టర్ రాజన్న,మాజి సర్పంచ్ లు,ఎంపీటిసి లు ముఖ్య నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## అధికారుల ఎన్నికల నిర్వహణపై సమీక్షా సమావేశం

**మందమర్రి టౌన్, జనవరి 27, సూర్య మేజర్ న్యూస్.**



సింగరేణిలో జరగబోవు అధికారుల ఎన్నికల్లో ఎలాంటి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూసుకోవాలని, అందుకు కావలసిన ముందస్తు ఏర్పాట్లను పూర్తి చేయాలని కార్పొరేట్ రక్షణ జిఎం గురువయ్య అధికారులకు సూచించారు. రేపు జరగబోవు సి.ఎం.ఓ ఏ.ఐ (అధికారుల) ఎన్నికల నిర్వహణపై శనివారం సేఫ్టీ జిఎం కార్పొరేట్ గురువయ్య ఆధ్వర్యంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించిన సమీక్ష సమావేశంలో అన్ని ఏరియాలలోని జనరల్ మేనేజర్ల తో బాటు మందమరి ఏరియా జనరల్ మేనేజర్ ఎ.మనోహర్ పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఎస్ఓ టు జిఎం రాజేశ్వర్ రెడ్డి, ఏఎస్ఓ రవీందర్, పర్సనల్ మేనేజర్ ఎస్. శ్యాంసుందర్ ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## 2024-25 సంవత్సరానికి గ్రంధాలయాల బడ్జెట్ పైన అధికారులతో సమీక్ష సమావేశం



**నిర్మల్ జనవరి 27, సూర్య మేజర్ న్యూస్**

జిల్లాలో గ్రంథాలయాలను సందర్శించే పాఠకుల సౌకర్యార్థం బడ్జెట్ అంచనాలను తయారు చేసినట్లు జిల్లా గ్రంథాలయాల ఇంచార్జి సెక్రెటరీ లక్ష్మిరాజ్యం వెల్లడించారు. శనివారం జిల్లా కలెక్టరేట్ లోని అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఫైజాన్ అహ్మద్ అధ్యక్షతన తన ఛాంబర్లో జిల్లా గ్రంథాలయాల బడ్జెట్ అంచనాల పై కమిటి సభ్యులతో సమావేశం నిర్వహించారు.ఈ సంధర్భంగా జిల్లా గ్రంథాలయాల బడ్జెట్ అంచనాల ను గ్రంథాలయాల సెక్రెటరీ చదివి వినిపించారు.2024-25 సంవత్సరానికి సంబంధించిన వ్యయములతో కూడిన బడ్జెట్ పరిశీలన, ఆమోద నిమిత్తం కమిటీ సమావేశమై కంప్యూటర్, లైబ్రరీ బుక్స్, జిల్లాలో గ్రంథాలయాల మేంటనెన్స్ సెమినార్లు తదితర అంచనాలతో కూడిన 1 కోటి 28 లక్షల 45 వేల 700 రూపాయాల బడ్జెట్ ను కమిటి ఆమోదం తెలిపింది.ఈ కమిటీలో డిపిఎల్పిఓ. రమేష్, డిపిఆర్ఓ.తిరుమల,విద్యా శాఖ పర్యవేక్షకులు తదితరులు పాల్గొన్నారు.

## డిగ్రీ అధ్యాపకుల సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

**నిర్మల్, జనవరి 27, సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకుల సంఘం నూతన క్యాలెండర్ను శనివారం కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ భీమారావు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకుల సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డా. పి.జి.రెడ్డి, జిల్లా అధ్యక్షుడు డా.అజయ్, కళాశాల యూనిట్ అధ్యక్షుడు డా. అనిల్ కుమార్, అధ్యాపకులు, తదితరులు ఉన్నారు.

## మందమర్రి నూతన సిఐగా బాలభద్ర రవి

**మందమర్రి టౌన్, జనవరి 27, సూర్య మేజర్ న్యూస్.**



తెలంగాణాలో ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ల బదిలీల్లో భాగంగా మందమర్రిలో విధులు నిర్వహించిన సీఐ జి మహేందర్ రెడ్డి ఐజిపి మల్టీ జోన్ 1 కు బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో అదిలాబాద్ పిఎస్ఆర్ పరిధిలో ( హైదరాబాద్ లో అటాచ్డ్ ట్రాఫిక్ సేఫ్టీ వింగ్ లో) విధులు నిర్వహిస్తున్న బాలభద్ర రవి మందమర్రి సర్కిల్ కు బదిలీ అయ్యారు. సీఐ రవి గతంలో మందమర్రి పట్టణ పోలీస్ స్టేషన్లో ఎస్ఐగా విధులు నిర్వహించారు.

## రోడ్డు భద్రత మాసోత్సవాలులో భాగంగా వాహనదారులకు అవగాహన

మొదటి పేజీ తరువాయి...

రామకృష్ణాపూర్ ఎస్సై రాజశేఖర్ పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం క్యాతనపల్లి రైల్వేస్టేషన్ గేట్ దగ్గర ఎస్ఐ పాల్గొని రోడ్డు భద్రత గురించి ద్విచక్ర వాహనదారుల కు హెల్మెట్ పై అవగాహన కలిపించారు. ఎక్కువ శాతం మరణాలు హెల్మెట్ వాడకపోవటం వల్ల జరుగుతున్నాయని ప్రతి ఒక్కరు మోటార్ సైకిల్ తో పాటు హెల్మెట్ తప్పనిసరిగా పెట్టుకోవాలి హెల్మెట్ ధరించినవాళ్లకు పువ్వులు అందించి అభినందించి ప్రోత్సాహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్.ఐ తోపాటు సిబ్బంది కూడా పాల్గొందం జరిగింది.

## పెళ్లి అయిన ఎనిమిది నెలలకే నవ దంపతుల ఆత్మహత్య

### - ఇంట్లో భార్య... స్మశాన వాటికలో భర్త - కొలహరి గ్రామంలో విషాద ఘటన

**గుడిహత్నూర్,జనవరి 27, సూర్య మేజర్ న్యూస్**

అదిలాబాద్ జిల్లా గుడిహత్నూర్ మండలంలోని కొలహరి గ్రామానికి చెందిన నూతన జంట ఆత్మహత్య చేసుకున్న ఘటన గ్రామంలో విషాదం నింపింది. స్థానికులు,పోలీసులు,తెలిపిన వివరాల ప్రకారం.మహారాష్ట్రలోని బోదిడి తాలూకా బుల్గా గ్రామానికి చెందిన పల్లవి(25) తో గుడిహత్నూర్ మండలం కొలహరి గ్రామానికి చెందిన సేవాలే విజయ్(27) కు గత మే నెలలో వివాహం జరిగింది. సంక్రాంతి పండుగకు పుట్టింటికి వెళ్ళిన పల్లవి తిరిగి శుక్రవారం మధ్యాహ్నం అత్తారింటికి వచ్చింది. ఆ సమయంలో కుటుంబ సభ్యులందరూ వ్యవసాయ పనుల్లో ఉన్నారు.కుటుంబ సభ్యులు పనులు ముగించుకుని సాయంత్రం ఇంటికి వచ్చేసరికి ఇంటి తలుపు గడియ పెట్టి ఉండడంతో ఇరుగుపొరుగు వారిని పిలిచి తలుపులు తీయించి చూడగా ఆమె పురుగుల మందు సేవించి అపస్మారక స్థితిలో పడి ఉంది. ఆమె భర్త విజయ్ ప్రైవేట్ వాహనాన్ని తెప్పించి చికిత్స నిమిత్తం రిమ్స్ తీసుకెళ్లగా,ఆమె మృతి చెందినట్లు వైద్యులు రాత్రి తెలిపారు. భార్య మృతి చెందడంతో తనపై ఎలాంటి అపవాదు వస్తుందో అన్న భయంతో అదిలాబాద్ పట్టణ శివారు ప్రాంతమైన తీర్పెల్లి స్మశాన వాటికకు వెళ్లి అక్కడ పురుగుల మందు సేవించి కొట్టుమిట్టా డుతుండగా గమనించిన వ్యక్తులు బంధువులకు సమాచారం అందించారు. విజయ్ కుటుంబ సభ్యులు అక్కడికి వెళ్లి అతనిని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించగా మృతి చెందినట్టు వైద్యులు తెలిపారు. పల్లవి ఆత్మహత్యకు గల కారణాలు ఇంకా తెలియక పోగా తన భార్య ఆత్మహత్య భయంతోనే భర్త విజయ్ ఆత్మహత్య చేసుకున్నట్లు తెలుస్తోంది. శనివారం అదిలాబాద్ రిమ్స్ లో పంచనామా అనంతరం పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.పెళ్లి జరిగిన ఎనిమిది నెలలకే నవ దంపతులు ఆత్మహత్య చేసుకొని ఇరు కుటుంబాల్లో తీరని విషాదం నింపారు.

## జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాలు



**నిర్మల్ జనవరి 27, సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్లో శనివారం ట్రాఫిక్ పోలీస్ ఆధ్వర్యంలో జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ వారోత్సవాలకు ముఖ్య అతిథిగా హాజరైన డీటీవో అజయ్ కుమార్ మాట్లాడుతూ రోడ్డుపై ప్రయాణం చేసేటప్పుడు జాగ్రత్తగా ప్రయాణించాలని వాహనదారులకు సూచించారు. వేగంగా వెళ్లి ప్రమాదాలకు గురై ప్రాణాలు పోగొట్టుకోవద్దని తెలిపారు. ట్రాఫిక్ నియమాలు పాటిస్తూ వాహనాలు నడపాలన్నారు.

## ఇన్ వ్యాలిడేషన్ డిపెండెంట్లను విధుల్లోకి తీసుకోవాలి - సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ వినతి

**మందమర్రి టౌన్, జనవరి 27, సూర్య మేజర్ న్యూస్.**

పెండింగ్లో ఉన్న డిపెండెంట్ లను సింగరేణి యాజమాన్యం స్పందించి వెంటనే విధుల్లోకి తీసుకోవాలని ఏఐటీయూసి బ్రాంచ్ కార్యదర్శి, కార్పొరేట్ చర్చల ప్రతినిధి, 11మెన్ కమిటీ సభ్యుడు శైలేంద్ర సత్యనారాయణ డిమాండ్ చేశారు. సింగరేణి వ్యాప్తంగా ఏఐటీయూసి యూనియన్ ఆధ్వర్యంలో చేపడుతున్న నిరసన కార్యక్రమాల్లో భాగంగా మందమర్రి ఏరియా జిఎం ఏ మనోహర్ కు శనివారం వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ మెడికల్ ఫిట్నెస్ పూర్తి చేసుకుని, సింగరేణిలో ఉద్యోగంలోకి చేరడానికి వేచి చూస్తున్నా డిపెండెంట్ ఉద్యోగులను వీలైనంత తొందరగా విధుల్లోకి చేర్చుకోవాలని, గత 3నెలలుగా డిపెండెంట్ ఉద్యోగులను విధుల్లోకి



తీసుకోకుండా యాజమాన్యం ఆలస్యం చేస్తుండటంతో వారి కుటుంబంలో ఆర్థిక ఇబ్బందులు తలెత్తుతున్నాయని యాజమాన్యానికి వినతి పత్రం అందించటం జరిగిందని తెలిపారు. అదేవిధంగా జూనియర్ అసిస్టెంట్లుగా ఉత్తీర్ణులైన అభ్యర్థులకు వెంటనే పోస్టింగ్ ఇవ్వాలని, పెండింగ్ లో ఉన్న కార్మికుల సమస్యలను సైతం పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బెల్లంపల్లి బ్రాంచ్ కార్యదర్శి దాగం మల్లేష్, ఆర్కేపి బ్రాంచ్ కార్యదర్శి ఆర్లకొండ అంజనేయులు, కేంద్ర కమిటీ సీనియర్ నాయకులు చిప్ప నర్సయ్య, ఏరియా జాయింట్ కార్యదర్శి కంది శ్రీనివాస్, నాయకులు సూరమళ్ళ వినయ్, గాండ్ల సంపత్, దాసరి తిరుపతి గౌడ్, మీనుగు లక్ష్మీనారాయణ, ఓదెలు, గొల్ల శ్రీనివాస్, మేకల సంతు, బానోతు నాగేశ్వరరావు, పంగ చంద్రశేఖర్, ప్రేమ్ లాల్, పొన్నం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా హజరత్ తాజుద్దీన్ బాబా రహ్మతుల్లాహ్ అలైహ్ 163వ జన్మదిన వేడుకలు

**బెల్లంపల్లి టౌన్, జనవరి 27, సూర్య మేజర్ న్యూస్:**



బెల్లంపల్లి పట్టణంలో హజరత్ తాజుద్దీన్ బాబా రహ్మతుల్లాహ్ అలైహ్ 163వ జన్మదినం సందర్భంగా రాష్ట్ర కాంగ్రెస్ మైనారిటీ సెల్ మాజీ కో ఆర్డినేటర్ అన్వర్ ఖాన్ ఆధ్వర్యంలో జెడ్. పి. ఎస్ ఎస్.ఉర్దూ మీడియం పాఠశాలలో ముఖ్య అతిధులు తెలంగాణ కాంగ్రెస్ రాష్ట్ర ప్రచార కన్వీనర్ నాతరీ స్వామి చేతుల మీదుగా విద్యార్థులకు పుస్తకాలు,పెన్నులు పంపిణి చేసి అనంతరం భోజన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందిఈ కార్యక్రమంలో ఉర్దూ స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు వై. సత్యనారాయణ,గెల్లి జయరాం, యండి. గౌస్, యండి. జావీద్ ఖాన్, తాజ్ ఖాన్, రసూల్ షరీఫ్, మత్తమరి సత్తిబాబు, లక్ష్మణ్ చారి, షైక్, గౌస్, యండి. అసిఫ్, అఫ్జాల్ బాబా, అమానుల్లాహ్ ఖాన్, బ్రహ్మం, ఫెరోజ్ ఖాన్, షాదఫ్,తదితరులు పాల్గొన్నారు.

## క్రీడా దుస్తుల పంపిణీ

**రెబ్బెన, జనవరి 27, సూర్య మేజర్ న్యూస్:**
కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా,సూర్య మేజర్ న్యూస్, జనవరి 27:సింగరేణి ఉద్యోగ క్రీడాకారులకు గోలేటి లోని సీఈఅర్ క్లబ్ లో జిఎం డి రవిప్రసాద్ శనివారం క్రీడా దుస్తులను అందజేశారు. 2022-23 నియర్ బై స్థాయి లో క్రీడా పోటీల్లో పాల్గొన్న ఉద్యోగులకు దుస్తులు, షూ పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కోల్ ఇండియా స్థాయి లో పతకాలు సాధించి సంస్థ కు మంచి



పేరు తీసుకురావాలని సూచించారు. కోల్ ఇండియా స్థాయి లో పతకాలు సాధించిన ఉద్యోగ క్రీడా కారులను సన్మానించారు. ఈ కార్యక్రమం లో ఎఐటియూసీ బ్రాంచ్ కార్యదర్శి ఎస్ తిరుపతి, ఎస్ఓటు జీయం మచ్చగిరి నరేందర్, డివైపియం రెడ్డిమల్ల తిరుపతి, సీనియర్ , పిఓ ప్రశాంత్, బెల్లంపల్లి ఏరియా స్పోర్ట్స్ కోఅర్డినేటర్ మురహరి రావు, జనరల్ క్యాప్టెన్ చంద్ర కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మీ సేవా ఆపరేటర్ కు ఉత్తమ అవార్డు

**లక్షణచాంద, జనవరి 27, సూర్య మేజర్ న్యూస్:**
మండలంలోని తహసిల్దార్ కార్యాలయంలో అవుట్ సోర్సింగ్ విభాగంలో పనిచేస్తున్న మీసేవ కంప్యూటర్ అపరేటర్ బెజ్జారం కిరణ్  గణతంత్ర్య దినోత్సవం సంద్భంగా కలెక్టర్ ఆశిస్ సంగ్వాన్,ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి,జడ్పి చైర్మెణ్ కొరిపెల్లి విజయ లక్ష్మి రాంకిషన్ రెడ్డి చేతుల మీదుగా జిల్లా స్తా యి ఉత్తమ అవార్డును  అందుకున్నారు. సాధారణ ఎన్నికల సమయంలో ఎన్నికల కమిషన్ ఇచ్చిన టాస్క్ ను పరిపూర్ణంగా పూర్తి చేసినందుకు ఈ అవార్డును అందుకున్నారు. అవార్డు పొందిన కిరణ్ ను తహసిల్దార్ శ్రీలత, డిప్యూటీ తహసిల్దార్ గంగాధర్ రెవెన్యూ సిబ్బంది పలు వురు అభినందించారు.



## ఎస్టి మోర్చ రాష్ట్ర అధ్యక్షునికి ఘన సన్మానం

**బెల్లంపల్లి టౌన్, జనవరి 27 సూర్య మేజర్ న్యూస్:**




భారతీయ జనతా పార్టీ ఎస్టి మోర్చ రాష్ట్ర అధ్యక్షులు కళ్యాణ్ నాయక్ ను బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొయ్యల ఏమాజి, అజ్మీరా శ్రీనివాస్ ఘనంగా సన్మానించారు. ఇటీవల రాష్ట్ర అధ్యక్షులు గా ఎన్నికైన కళ్యాణ్ నాయక్ ఆధ్వర్యంలో రాష్ట్ర బృందం చారిత్రక ప్రదేశమైన కొమరం భీమ్ స్వస్థలం అయిన జోడేఘాట్ స్వస్థలాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన బెల్లంపల్లిలోని బిజెపి కార్యాలయానికి వచ్చారు. ఈ సందర్భంగా ఏమాజి మాట్లాడుతూ ఆయనను అభినందించారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో గిరిజనులు అధికంగా ఉన్నారని , వారి సమస్యలపై పోరాటం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఆయనను శాలువాతో, పూల మాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి గోవర్దన్, సీనియర్ నాయకులు అజ్మీరా శ్రీనివాస్, స్వామి, ఆకుల శంకర్, మోహన్, శ్రావణ్ కుమార్, నర్సింగ్, రాములు, అజ్మీరా సుభాష్, సంతోష్ అగర్వాల్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తలకు అండగా ఉంటా


### -ఎమ్మెల్యే ప్రేం సాగర్ రావు

**లక్షెట్టిపేట, జనవరి 27 సూర్య మేజర్ న్యూస్:**



కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటానని మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు అన్నారు. మండలంలోని దౌడపెల్లి గ్రామానికి చెందిన గాగిరెడ్డి లక్ష్మారెడ్డి ఇటీవల అనారోగ్యంతో మరణించగా శనివారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, మనోధైర్యాన్ని కల్పించారు. అంతకుముందు అయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.. కష్ట కాలంలో పార్టీని ఆదుకున్న వారిని తానేప్పుడు మరచిపోనన్నారు. ప్రతి కార్యకర్తకు న్యాయం చేస్తామన్నారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ మండల, గ్రామ నాయకులు ఉన్నారు.

## మండల స్థాయి స్పెల్ విజార్డ్ డ్రామా పోటీలు



**నిర్మల్, జనవరి 27, సూర్య మేజర్ న్యూస్:**
నిర్మల్ జిల్లాలోని అన్ని మండలాల్లో స్కేర్ట్ ఆధ్వర్యంలో ఎల్టా టీఎస్ సౌజన్యంతో స్పెల్ విజార్డ్ డ్రామా పోటీలు నిర్వహిస్తున్నట్లు జిల్లా విద్యాధికారి రవీందర్ రెడ్డి తెలిపారు. రేపు మండల స్థాయిలో జరిగే ఈ పోటీలకు ఆంగ్ల ఉపాధ్యాయులు విద్యార్థులను హాజరుపరచాలని తెలిపారు. ఈ పోటీలో గెలిచినవారు ఫిబ్రవరి 13న జిల్లా స్థాయిలో, అందులో గెలిచినవారు 26న రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు.

# హైదరాబాదుకు ప్రారంభమైన లహరి స్లీపర్ బస్సులు




**మంచిర్యాల రూరల్, జనవరి 27 , సూర్య మేజర్ న్యూస్:**

మంచిర్యాల ఆర్టీసీ డిపోకు కొత్తగా మంజూరైన లహరి స్లీపర్ ఏసీ, నాన్ ఏసీ బస్సులను స్థానిక ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేం సాగర్ రావు ప్రారంభించారు. శనివారం ఆర్టీసీ డిపోలో పూజలు చేసిన అనంతరం జెండా ఊపి బస్సులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, మంచిర్యాల ప్రయాణికులకు కొత్త బస్సులు సౌకర్యంగా ఉంటాయని అన్నారు. ఆర్టీసీ డిపోలో పనిచేసే మహిళలకు ప్రత్యేక విశ్రాంతి గది నిర్మించాలని డిపో మేనేజర్‌ను ఆదేశించారు. ఆర్టీసీ లో స్థానికంగా ఎలాంటి సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకువస్తే తప్పకుండా పరిష్కరిస్తానని భరోసా ఇచ్చారు. అసెంబ్లీ ఎన్నికల్లో బీఆరెస్ ను ప్రజలు తిరస్కరించినా ఇంకా కాంగ్రెస్ పై దుమ్మెత్తిపోయడం శోచనీయమన్నారు. బీఆరెస్ నేతలు పద్ధతులు మార్చుకోకపోతే వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు తగిన రీతిలో బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో జాప్యం చేయడం లేదని తెలిపారు. రోజు తాగునీరు సరఫరా చేస్తున్నామని కొన్ని సమస్యలు ఉన్నా వాటిని కొద్దిరోజుల్లో పూర్తిస్థాయిలో పరిష్కరిస్తామని చెప్పారు. మాజీ ఎమ్మెల్యే దివాకర్ రావులాగా హామీలు ఇచ్చి మాట తప్పనని స్పష్టం చేశారు. 100 ఫీట్ల రోడ్, ఓవర్ బ్రిడ్జి హామీలు ఏమయ్యాయని నిలదీశారు. సీఎం.రిలీఫ్ ఫండ్ ఇప్పటికి అనేక మందికి ఇప్పించానని మరికొన్ని మంజూరుకానున్నాయని తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ధనిక రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి తీసుకువెళ్లాడని విమర్శించారు. ఎన్నికల ముందు 8,600 కోట్ల రూపాయలు కాంట్రాక్టర్ల కు చెల్లించి కమీషన్లు తీసుకున్నారని ఆరోపించారు. కేసీఆర్ లా గా హామీలు ఇచ్చి మాటతప్పే నైజం కాంగ్రెస్ ది కాదని అన్నారు. ఆరు హామీలు అమలు చేసి తీరుతామని స్పష్టం చేశారు. ఉచిత బస్సు ప్రయాణం పథకం పట్ల మహిళలు హర్షం వ్యక్తం చేస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ డిపో మేనేజర్ రవీంద్రనాథ్, అసిస్టెంట్ మేనేజర్ దేవపాల తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరాంపూర్ సీఐగా బన్సీలాల్

**నస్పూర్, జనవరి 27, సూర్య మేజర్‌న్యూస్:**



రామగుండం కమీషనరేట్ పరిధిలోని సీఐల బదిలీల్లో భాగంగా శ్రీరాంపూర్ సీఐగా ఆర్.బన్సీలాల్‌ను నియమించారు. శ్రీరాంపూర్ సీఐగా పనిచేస్తున్న జి.రమేష్‌బాబును సీసీఎస్‌బి-4 రామగుండంకు బదిలీ చేశారు. బెల్లంపల్లి 1టౌన్ సీఐగా పని చేస్తున్న బన్సీలాల్‌ను శ్రీరాంపూర్‌కు బదిలీ చేశారు.

# మందమర్రి నూతన సీఐగా బాలభద్ర రవి

**మందమర్రి టౌన్, జనవరి 27, సూర్య మేజర్ న్యూస్:**




తెలంగాణాలో ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ల బదిలీల్లో భాగంగా మందమర్రిలో విధులు నిర్వహించిన సీఐ జి మహేందర్ రెడ్డి ఐజిపి మల్టీ జోన్ 1 కు బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో అదిలాబాద్ పిఎస్ఆర్ పరిధిలో ( హైదరాబాద్ లో అటాచ్డ్ ట్రాఫిక్ సేఫ్టీ వింగ్ లో) విధులు నిర్వహిస్తున్న బాలభద్ర రవి మందమర్రి సర్కిల్ కు బదిలీ అయ్యారు. సీఐ రవి గతంలో మందమర్రి పట్టణ పోలీస్ స్టేషన్లో ఎస్ఐ గా విధులు నిర్వహించారు.

# పేదల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుంది

**పెంబి, జనవరి 27, సూర్య మేజర్ న్యూస్:**

పేదల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే బొజ్జు పటేల్ అన్నారు. మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో లబ్ధిదారులకు మంజూరు అయిన 36 కళ్యాణ లక్ష్మీ చెక్కులను పంపిణి చేసారు, ఎ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వస్తే సంక్షేమ పథకాలను తొలగిస్తుందని దుష్ప్రచారం చేసారని, ఇప్పటికి కొంతమంది దుష్ప్రచారం చేస్తున్నారని అలాంటి మాటలను పట్టించుకోవద్దని సూచించారు. తన హయాంలో ఎక్కడ అవినీతి జరిగిన, ప్రభుత్వ కార్యాలయాలలో ఎవరు లంచం అడిగిన నేరుగా తన దృష్టికి తీసుకొని రావాలని అన్నారు. మండలం లో ప్రభుత్వ భూములు కబ్జాకు గురి అయినాయని సర్వే నెంబర్ 205 గల భూమిపై



వెంటనే విచారణ చేపట్టాలని ఎమ్మార్వో లక్ష్మణ్ ను అదేశించారు. రైతు బందు, సహా మిగిలిన హామీల అమలు త్వరలోనే ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు స్వప్నిల్ రెడ్డి, సర్పంచ్ రాధా శ్రీనివాస్, సిడిపిఓ సరిత, సూపర్వైజర్ నిర్మల,శ్రీలత, ఎంపీడీవో సుధాకర్, ఎంపీ ఓ రత్నాకర్ రావు, తాసిల్దార్ లక్ష్మణ్, నాయకులు తులాల శంకర్, గుడిసె రమేష్, గుగ్గిల భూమేష్, సల్ల ప్రశాంత్ రెడ్డి, వెద్మ శేఖర్,మల్లెపెల్లి స్వామి, తోకల మహేందర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేసినఎమ్మెల్యే

పెంబి మండలంలో అధికారులు ప్రజాప్రతినిధులు ప్రోటోకాల్ పాటించడం లేదని ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేసారు. శనివారం మండలంలోని శేట్ పల్లి, కొలం గూడా లో ఒక్కొక్కటి 5లక్షల తో నూతనంగా నిర్మించిన అంగన్వాడీ కేంద్రానికి ప్రారంభనికి వచ్చిన ఎమ్మెల్యే నూతన భవనానికి శిలా పలకం లేదని అధికారుల పై ఆగ్రహం వ్యక్తం చేసారు, శిలా పలకం లేకపోవడంతో అంగన్వాడీ ప్రారంభం చేయకుండా తిరిగి వెళ్ళిపోయారు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అధికారులు సమయపాలన పాటించాలని, అధికారులైనా నాయకులైన ప్రోటో కాల్ పాటించాలని అన్నారు. అధికారులు ఇష్టం వచ్చిన రీతిలో పని చేస్తున్నారని అన్నారు, ఇప్పటికైనా అధికారులు తమ తీరును మార్చుకోవాలని హెచ్చరించారు.

# ఘనంగా ఎలక్ట్రీషన్ దినోత్సవం

**మందమర్రి టౌన్, జనవరి 27, సూర్య మేజర్ న్యూస్:**



ప్రపంచానికి చీకటి నుంచి వెలుగులోకి తీసుకువచ్చిన ప్రముఖ శాస్త్రవేత్త థామస్ అల్వా ఎడిసన్ ప్రపంచంలో మొట్టమొదటి కరెంటు బల్బు ఆవిష్కరించిన రోజునే ఎలక్ట్రీషియన్ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నామని ప్రైవేట్ ఎలక్ట్రీషన్ వెల్ఫేర్ సొసైటీ సభ్యులు అన్నారు. శనివారం ఎలక్ట్రీషన్ దినోత్సవాన్ని పురస్కరించుకొని మందమర్రి ప్రైవేట్ ఎలక్ట్రీషన్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో థామస్ అల్వా ఎడిషన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎలక్ట్రీషన్ కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఆధునిక పరిజ్ఞానంతో విద్యుత్ రంగంలో అనూహ్యమైన మార్పులతో మనిషి జీవన విధానం నేడు ఎల్ఈడి దీప కాంతులతో వెలిగిపోతున్నదని, అయితే దాదాపు 150 సంవత్సరాల క్రితం పరిస్థితిని విశ్లేషిస్తే, నాడు మనిషి సూర్యుని వెలుగు మీదనే ఆధారపడి తన జీవితాన్ని కొనసాగించేవారని, సహజ వనరులతో కొవ్వొత్తులు, బుడ్డి దీపాలు ఉన్ననూ అవి కేవలం సంపన్నుల వరప్రసాదాలుగా ఉండేవని, నేటి ఆధునిక జీవన విధానంలో సామాన్యునికి కూడా విశేష భోగ వసతులు అందుబాటులో ఉన్నాయని, అందుకు కారణం తమ మెదడులోని ఆలోచనలకు పదునుపెట్టి సరికొత్త విధానాలను, సాంకేతిక వసతులను, పరికరాలను కనుగొన్న ఎందరో శాస్త్రవేత్తలు. ఆ కోవలోనే పయనిస్తూ తన పరిశోధనల ద్వారా విద్యుత్ రంగంలో ఎన్నో విప్లవాత్మక మార్పులకు అంకురార్పణ చేసి, నేడు మనం అనుభవిస్తున్న అన్ని రకాల ఆధునిక పరిజ్ఞానానికి మూలపురుషుడు అయిన థామస్ ఆల్వా ఎడిసన్ నేటి మన ఆదర్శమూర్తి అని అన్నారు. ఈ రోజున ఎలక్ట్రీషన్స్ అందరూ ఒక పండగ లాగా ఘనంగా జరుపుకుంటామని, ఎలక్ట్రీషన్స్ అందరూ ఐకమత్యంతో సంఘం బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రైవేట్ ఎలక్ట్రీషియన్ %డ% ప్లంబింగ్ పట్టణ అధ్యక్షుడు ఎండి అజీజుర్ రహ్మాన్, సెక్రటరీ పిల్లి మల్లేష్, కోశాధికారి మద్ది వేణుగోపాల్ గౌడ్, కుమార్, వై సురేష్, కే.వాసు, ఎండి మొయినూర్ రెహమాన్, జి శేఖర్, రవీందర్, మధుకర్, అనిల్, లక్ష్మణ్, రబ్బానీ, హైమద్, శివ ప్రసాద్, సయ్యద్ జమీల్, మల్లేష్, సందీప్, ఎండి సమీర్ పాల్గొన్నారు.